# సూర్య

www.suryaa.com

## రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

3 ఆగస్టు 2024 | శనివారం | పేజీలు : 8


## తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యతపైన అవగాహన



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి( ఆగస్టు 02): శుక్రవారం కలెక్టర్ కార్యాలయలోని మిని కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యత పైన అవగాహనా కార్యక్రమం అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ అద్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...

మిగతా 3లో

# వైభవంగా మహేంద్ర యూనివర్సిటీ మూడవ వార్షిక స్నాతకోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నరసింహ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఆగస్టు 02): మేడ్చల్ జిల్లా బహదురుపల్లి లోని మహేంద్ర యూనివర్సిటీలో మూడవ వార్షిక స్నాతకోత్సవం వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మానవ విలువలతో కూడిన విద్య సమాజంలో వ్యక్తి ఉన్నతికి తోడ్పడుతుందని అన్నారు. మీరు సాధించిన ఈ విజ్ఞానము, నైపుణ్యాలతో సాధించిన డిగ్రీ రేపటి మీ భవిష్యత్తుకు పునాది అని అన్నారు. 21వ శతాబ్దంలో ప్రపంచం చాలా వేగంగా మారుతున్న సందర్భంగా అవకాశాలను అందిపుచ్చు కోవడంలో అనేక సవాళ్ళను ఎదురుకోవలసి వస్తుందని దానికి తగ్గ నైపుణ్యం, సామర్థ్యాన్ని పెంపొందించు కోవాలని అన్నారు. విజ్ఞానం, సమాచారం అనేది జాతీయ సరిహద్దులను దాటి అంతర్జాతీయ సరిహద్దులకు చేరుతుందని, అరచేతుల్లోనే ప్రపంచ స్థితిగతులను వ్యాపార లావాదేవీలను ప్రపంచ నలుమూలల సమాచారం అంతర్జాలం వలన వీక్షించగలుగుతున్నామని అన్నారు. అన్ని రంగాలలో సైన్స్ ద్వారా విప్లవాత్మకమైన మార్పులకు అనుగుణంగా విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని వేగంగా మారుతున్న ప్రపంచానికి అనువైన, అతి చురుకైన జీవన విలువల గురించి దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు. మార్టిన్ లూథర్ కింగ్ ప్రకారం మీరు ఎగరలేకపోతే పరుగెత్తండి, మీరు పరుగెత్తలేకపోతే నడవండి, మీరు నడవలేక పోతే పాకండి, కానీ ఎటువంటి పరిస్థితుల్లో ఐన మీ ప్రయత్నాలు ఆపకుండా



ముందుకు సాగండి అని విద్యార్థులకు అవగాహన కలిగించారు. మానవ విలువలతో కూడిన విద్య ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేసారు. అనంతరం గ్రాడ్యుయేట్ చేసిన విద్యార్థులందరికీ అభినందనలు తెలుపుతూ మీ కళలను నెరవేర్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వ్యవస్థాపకుడు ఆనంద్ మహేంద్ర, గెస్ట్ అఫ్ హానర్‌గా శోభన కామినేని, యూనివర్సిటీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజల జీవనోపాధిని

## మెరుగుపర్చడానికి అధికారులు కృషి చేయాలి

- స్వచ్ఛదనం పచ్చదనంపై వ్యాసరచన, పద్య గేయ పోటీలు
- లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్ (ఆగస్టు02): ప్రజల జీవనోపాధిని మెరుగు పర్చడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శుక్రవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్య క్రమంలో చేపట్టాల్సిన పనులపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారుల తో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆగస్టు 5వ తేదీ నుండి 9వ తేదీ



సమావేశంలో పాల్గొన్న జిల్లా అధికారులు.

మిగతా 3లో

## ఆగస్టు 5 నుంచి 9 వరకు

# స్వచ్ఛదనం-పచ్చదనం

### కార్యక్రమాన్ని విజయవంతంగా అమలుచేయాలి - జిల్లా కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి( ఆగస్టు 02): శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ కె.శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా స్థాయి అధికారుల తో కలిసి స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణ పై మండలాల స్పెషల్ ఆఫీసర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, ఏ.పీ.ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో స్వచ్ఛదనం-పచ్చదనంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పారిశుధ్యం, గ్రీనరీని పెంచడమే లక్ష్యంగా జిల్లాలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ఆగస్టు 5 నుంచి ఆగస్టు 9 వరకు నిర్వహించాలని అన్నారు. ఆగస్టు 5న జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో ప్రతి పట్టణ వార్డులో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని అధికారులు పౌరులతో కలుపుకోని ప్రారంభించాలని సూచించారు. అంతే కాకుండా ఆగస్టు 5 నుండి ప్రారంభం తరువాత రోజు నుండి (ఆగస్టు 6 తాగునీరు వర్షపు నీటీ సంరక్షణ, ఆగస్టు 7 కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాలు, గుంతలు పూరించటం, ఆగస్టు 8 ఆరోగ్యం వీధి కుక్కల బెడదపై దృష్టి, ఆగస్టు 9 ప్రభుత్వ సంస్థలను, ప్రభుత్వ స్థలాలను శుభ్రపర్చడం) రోజు వారిగా స్వచ్ఛదనం - పచ్చదనం

మిగతా 3లో

# సుప్రీంకోర్టు తీర్పు చరిత్రాత్మకం

## మీ నిత్య అన్వేషి, ప్రజాహితం యాత్రికుడు సంత్ స్వామి పొన్నాల గౌరీశంకర్



అంబర్పేట్, మేజర్ న్యూస్ దక్ళ్యాఎష్ణమాదిక 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటల ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఎస్సీ వర్గీకరణకు న్యాయం జరిగిందని, ఈ తీర్పు చరిత్రాత్మకమైనదని నిత్య అన్వేషి, ప్రజాహితం యాత్రికుడు అలుపెరుగని బాటసారి, జ్ఞాన బిక్ష పాత్రతో జీవిస్తున్నా, ఆద్యత్మీక వేత్త, సామాజిక వేత్త, తెలుగు భాషోద్యమ వేత్త, ప్రజా జర్నలిస్టు సంత్ స్వామి పొన్నాల గౌరీశంకర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణపై గురువారం డిల్లీలో వెల్లడించిన సుప్రీంకోర్టు తూర్పు చరిత్రత్మాకమైనదని స్వామి పొన్నాల గౌరీశంకర్ హర్శం వ్యక్తం చేశారు. మాదిగల పోరాటల ఫలితంగా ఎస్సీ వర్గీకరణకు న్యాయం జరిగిందని కొనియాడరు. ఎన్ని కష్టాలు ఎదురైనా సహనం కోల్పోకుండా,పట్టుదలతో పోరాడిన మాదిగ నేతలకు, మందా క్ర్యాఎష్ణ మాదిగకు, ఆయనకు సహకరించిన ఉద్యమ నేతలకు పేరు పేరున హ్ర్యాఎదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ న్యాయమైన ఉద్యమానికి పూర్తిస్థాయిలో సహకరించిన దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బిజేపి అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాజ్య సభ సభ్యులు కోవా లక్ష్మన్, జాతీయ నాయకులు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సహా ఇంచార్జీ పొంగులేటి సుధాకర్ రెడ్డి తదితరులకు హ్ర్యాఎదయపూర్వక ధన్యవాదాలు పొన్నాల గౌరీశంకర్ తెలిపారు.

## మూడవ వార్షిక స్నాతకోత్సవం నిర్వహించిన మహీంద్రా విశ్వవిద్యాలయం



హైదరాబాద్,మేజర్ న్యూస్ : మహీంద్రా విశ్వవిద్యాలయం ఈరోజు తమ మూడవ వార్షిక స్నాతకోత్సవాన్ని నిర్వహించి, 751 మంది విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేసింది. ఈ వేడుకలో విద్యా పరంగా అత్యుతమ ప్రతిభ కనబరచడం తో పాటుగా పరిశోధనల పరంగా విజయాలు సాధించిన మరియు సమాజానికి అసామాన్యమైన సేవలను అందించిన విద్యార్థులకు పతకాలను ప్రదానం చేశారు. ఈ సంవత్సరం ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ ప్రోగ్రామ్లోని విద్యార్థుల కోసం కూడా మొదటి సారిగా స్నాతకోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహీంద్రా యూనివర్శిటీ ఛాన్సలర్ ఆనంద్ మహీంద్రా అధ్యక్షత వహించారు. తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనరసింహ ముఖ్య అతిథిగా విచ్చేశారు. అపోలో హాస్పిటల్స్ ఎంటర్ప్రైజ్ ప్రమోటర్ డైరెక్టర్, అపోలో హెల్త్ అండ్ అపోలో ఫార్మసీస్ ఎగ్జిక్యూటివ్ చైర్పర్సన్ శోభనా కామినేని గౌరవ అతిథిగా హాజరయ్యారు. మహీంద్రా యూనివర్శిటీ బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ మెంబర్ సిపి గుర్నానీ, మహీంద్రా యూనివర్శిటీ బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ మెంబర్ మోహిత్ జోషి, బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ సభ్యురాలు అనుజా మహీంద్ర శర్మ కూడా పాల్గొన్నారు. మహీంద్రా యూనివర్సిటీలో స్టూడెంట్ రెసిడెంట్ హాల్ను రాజనరసింహ మరియు కామినేని ప్రారంభిం చారు. ఈ స్నాతకోత్సవంలో దామోదర్ రాజన రసింహ మాట్లాడుతూ.. రిస్కు తీసుకోవడానికి ఇష్టపడే మరియు ఎక్సలెన్స్ను దృ్యాఎష్టి సారించే విద్యార్థులను మహీంద్రా యూనివర్శిటీ ప్రోత్సహిస్తోంది.. అని అన్నారు. శోభనా కామినేని మాట్లాడుతూ, నేటి డిజిటలైజ్డ్ ప్రపంచంలో యువత లక్ష్యత ఆలోచనలపై ద్ర్యాఎష్టి పెట్టాలన్నారు. మహీంద్రా యూనివర్శిటీ ఛాన్సలర్, ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ విశ్వవిద్యాలయం కేవలం సాంకేతిక రంగాలకు మాత్రమే కాకుండా, సాంకేతికత మరియు మానవీయ శాస్త్రాల మధ్య సంబంధాలను అర్థం చేసుకునే విస్ర్యాఎత ఆలోచనాపరులను రూపొందించడంలో సహాయపడుతుందన్నారు. మహీంద్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మేడూరి మాట్లాడుతూ, శరవేగంగా అభివ్ర్యాఎద్ధి చెందుతున్న ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలతో తెలంగాణ యువతను సన్నద్ధం చేసే కార్యక్రమాలను కూడా తాము ప్రారంభించామన్నారు. మహీంద్రా విశ్వవిద్యాలయ ఏర్పాటుకు ఊపిరిలూదిన వినీత్ నయ్యర్కు మరణానంతరం గౌరవ డాక్టరేట్ ను స్నాతకోత్సవంలో భాగంగా అందజేసారు.

## మియాపూర్ డివిజన్లోని సమస్యలను పరిష్కరించాలి

### డివిజన్లోని కాలనీ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ ఉప్పలపాటికి వినతి



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృ్యాఎద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీలో అసోషియన్ సభ్యులు శుక్రవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను కలిసి కాలనీలలో పలు సమస్యలు చేపట్టాల్సిన పలు అభివృ్యాఎద్ధి పనులపై వినతి పత్రం అందజేశారు. ఈ క్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సానుకూలంగా స్పందించారు. డివిజన్ లోని అన్ని కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, కాలనీలలో తలెత్తినటువంటి సమస్యలను అధికారుల దృ్యాఎష్టికి తీసుకువెళ్లి విడతలవారీగా పరిష్కరిస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సౌకర్యాలు కలిపిస్తామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ ను అన్ని రంగాలలో అభివృ్యాఎద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ రావు, దశరథ్, జాంగిర్, ఫ్రాన్సిస్, గోపాల్ రెడ్డి, సంతోష్ ముదిరాజ్, క్ర్యాఎష్ణ, ఉమా కిషన్, రజినీకాంత్, నరేష్ నాయక్, శివ ముదిరాజ్, కప్పెర రమేష్, అనిల్ రెడ్డి, హరినాథ్ రెడ్డి,నరేష్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, శివ, రాజేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి



### శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్

మాదాపూర్,మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి మొక్కలను నాటాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో బస్తి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మాస్టర్ మైండ్స్ స్కూల్ విద్యార్థులతో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో బస్తి నాయకులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు మానవాళి మనుగడకు ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చని తెలంగాణకు మనం ప్రతినబునాలన్నారు, విద్యార్థులు వారి వారి ఇంట్లో మొక్కను నాటాలని వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు, వన మహోత్సవంలో అందరిని భాగస్వాములు చేసి ముఖ్యమంత్రి .ఏ.రేవంత్ రెడ్డి తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సురేష్ నాయక్,సుభాష్ చంద్ర బోస్ నగర్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు,నాయకులు శివ,మునఫ్ ఖాన్,ఇస్మాయిల్, ముక్తర్,వెంకటేష్, సత్యనారాయణ యాదవ్,బుజంగం,రాములు యాదవ్,ఖాజా,అష్రాఫ్,మహిళలు శశిరేఖ,లక్ష్మీ,పార్వతి తదితరులు పాల్గొన్నారు..

## ఆలయ కమిటీ అధ్యక్షులు కె.హరిబాబును సత్కరించిన చైర్మన్ వర్కల సత్యనారాయణ



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నాంపల్లి మండల కార్యాలయంలో జరిగిన బోనాల పండుగ ఉత్సవాల్లో జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్లోని శ్రీ కనకదుర్గా మాత ఆలయ కమిటీ అధ్యక్షులు కె. హరిబాబును, ఆలయ కమిటీ చైర్మన్ వర్కల సత్యనారాయణ ప్రత్యేకంగా ఆయనకు శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వర్కల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఏటా బోనాల ఉత్సవాలను నాంపల్లి మండల కార్యాలయంలో మండల అధికార,సిబ్బందిచేత ఘనంగా నిర్వహిస్తున్నామని,ఈసారికూడ ఘనంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి ఏ. రమేష్,ఉపాధ్యక్షులు రామకృష్ణ,కోశాధికారి కె.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మేరు సంఘం ఎన్నికల్లో పోటీ చేసేందుకు కీర్తిరాజ్ గోపాల్ ప్యానల్ నామినేషన్ దాఖలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ రాష్ట్ర మేరు సంఘం ఏన్నికల్లో పోటీ చేసేందుకు కీర్తిరాజ్ గోపాల్కు చెందిన 34 మంది ప్యానల్ సభ్యులు శుక్రవారం ర్యాలీగా బయలుదేరి దారుషిఫాలోని రాష్ట్ర కార్యాలయంలో నామినేషన్ వేశారు. ప్రారంభంలో చాదర్ఘాట్లోని శ్రీదర్బార్ మైసమ్మ దేవాలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ నామినేషన్ల పత్రాలను రాష్ట్ర ఏన్నికల అధికారి పి. సురేష్కుమార్కు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కీర్తి రాజ్ గోపాల్, ప్రదాన కార్యదర్శిగా ధీకొండ నర్సింగ్రావు,కోశాధికారిగా టి. వేంకటేశ్వర్రావు తదితర ప్యానల్కు చెందిన సభ్యులు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు కె. భాస్కర్రావు,కీర్తి ప్రభాకర్,ఎస్.బి.సంగేవార్,డి. శ్రీనివాస్,కె.వేంకటేష్, ఓదెల సత్యనారాయణ,కె. చంద్రశేఖర్,కె.సురేష్బాబు,ఆర్.రవికుమార్,ఓ.శేఖర్,కె. సంజీవ్తోపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## తల్లి పాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

### జవహర్నగర్ మేయర్ దొంతగాని శాంతిగౌడ్



జవహర్ నగర్, మేజర్న్యూస్ః తల్లి పాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ దొంతగాని శాంతికోటేష్గౌడ్ అన్నారు. శుక్రవారం జవహర్నగర్ కార్పోరేష్లోని అంగన్వాడి సెంటర్లో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల కార్యక్రమానికి ఆమె ఉఖ్య అతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ..పిల్లలకు తల్లి కనీసం ఆరు నెలలు తల్లి పాలు పట్టాలన్నారు. తల్లి పాలతోనే పిల్లలు తొందరగా శారీరంగా, మానసికంగా ఎదుగుతారని సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అనురాధ, బాలింతలు, స్థానికులు తదితరులు పాల్గోన్నారు.



# తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యతపైన అవగాహన

**మొదటిపేజీ తరువాయి...** ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు మొదటి వారమంతా తల్లిపాల అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారంటే బిడ్డకు తల్లిపాల ప్రాధాన్యత ఎంత అవసరమో తెలుసుకవాలనే అవగాహనను జిల్లా వ్యాప్తంగా కలిగించే విధంగా పలు కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు తల్లిపాల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా అధికారులకు వివరించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో వైద్య సిబ్బందితో కలిసి గర్భిణీ, బాలింతలు, మరియు ఇతర మహిళలందరికి అవగానా కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమాధికారిణి పద్మజా రమణ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు డి డబ్ల్యూఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 6న అల్వాల్ ప్రభుత్వ ఐ.టి.ఐలో జాబ్ మేళా

### జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి ఎం. రాధిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ ( ఆగస్టు 02): మేడ్చల్ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు, జిల్లా ఉపాధి కల్పన శాఖ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 6న మంగళవారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అల్వాల్ ప్రభుత్వ ఐ.టి.ఐ లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ జిల్లా ఆదికారి ఎం. రాధిక వెల్లడించారు. ఈజాబ్ మేళాలో రిలయన్స్, జియో, ఇన్ఫర్మేషన్ కం జియో ఫైబర్ కంపెనీలు పాల్గొన్ననున్నాయని, ఇందులో 18 – 30 ఏళ్ల మధ్య వయస్కులైన అభ్యర్థులు పాల్గొనవచ్చన్నారు. టెన్త్, ఇంటర్ చదివినఅర్హత ఆసక్తి గల యువతి యువకులు www.nic.gov.in portalలో రిజిస్టర్ చేసుకొని, జాబ్ మేళాకు హాజరు కావాలన్నారు. ఇందులో కంపెనీ హెచ్.ఆర్. ప్రతినిధులతో ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. అదనపు సమాచారం కోసం : సెల్ నెంబర్:7386809422, 9866465024 లకు సంప్రదించవచ్చు.

## సుప్రీం కోర్టు తీర్పుతో ఎమ్మార్పీఎస్ నాయకుల హర్షం



అంబేడ్కర్ చౌరస్తాలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 2): సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం కొడంగల్‌లో ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ చౌరస్తాలో టపాసులు పేల్చి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ వర్గీకరణ కోసం గత 30 ఏళ్లుగా మాదిగ దండోరా ఉద్యమం చేస్తున్న విషయం యావత్తు భారతదేశంలోని ప్రతీ రాజకీయ పార్టీకి తెలిసిన విషయం అన్నారు. ఈ విజయాన్ని ఎస్సీ వర్గీకరణ కోసం అసువులు బాసిన మాదిగ అమరవీరులకు అంకితమిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎస్. సోమశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్కప్ప, కార్యదర్శి ఆర్.అంజి, దస్తప్ప, అశోక్, సిద్దు, నాగప్ప, నర్సప్ప, నాగేశ్, మహేశ్, వెంకట్ తదితరులుప పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జాతీయ కో ఆర్డినేటర్‌కు సన్మానం



కృష్ణంరాజును సన్మానిస్తున్న మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 2): యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజును జాతీయ కో ఆర్డినేటర్‌గా నియమించడంతో మైనారిటీ నాయకులు సన్మానించారు. శుక్రవారం కొడంగల్‌లో మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో ఆయనను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండీ.జాకీర్, షేక్ సాబెర్, సయ్యద్ వాహెద్, సయ్యద్ ఖాలీద్, ఎండీ.రహీం, ఎండీ.ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం

**మొదటిపేజీ తరువాయి...** కార్యక్రమ నిర్వహణకు గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డు స్థాయిలో ప్రత్యేకంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.., స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో పరిశుభ్రత, పచ్చదనం పెంపొందేలా తీర్చిదిద్దేందుకు ప్రజలను, ప్రజా ప్రతినిధులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, ప్రకృతి వనాలు, పల్లె ప్రకృతి వనాలలో చనిపోయిన మొక్కలను తొలగించి వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అన్ని గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టాలని, ప్రతి రోజు ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేసి వ్యాధులు ప్రబలకుండా స్వచ్ఛమైన త్రాగునీటిని అందజేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. స్వచ్ఛతనం – పచ్చదనం కార్యక్రమం చేపట్టేందుకు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులను భాగస్వాములు కావాలన్నారు. గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శి, ఆశా కార్యకర్త, వీ.ఓలతో కమిటీని ఏర్పాటు చేసుకుని నిర్దేశిత కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలోని ఆసక్తి గల యువతను, పాఠశాలల హెచ్.ఎంలు, మెడికల్ ఆఫీసర్లు కూడా పాల్గొనే విధంగా కార్యచరణ చేపట్టాలన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున పారిశుధ్యం పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

స్పెషల్ ఆఫీసర్లు వారికి సబంధించిన మండలాల్లలో, నియోజకవర్గల్లలో వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ హాస్టల్ లను ఆకస్మికంగా సందర్శించి పరిశుభ్రత, త్రాగునీరు, వంట శాలలను క్షేత్ర స్థాయిలో పరిశీలించలన్నారు. అంతే కాకుండా హాస్టల్స్ లో విధ్యార్థిని విద్యార్థులకు వ్యాధుల బారీన పడకుండా వైద్యధికారులు ప్రత్యేక క్యాంపులు నిర్వహించలన్నారు. స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం ముగుసిన తరువాత కూడా శానిటేషన్, వాటర్ సప్లై తీరుతెన్నులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, మరో రెండుమూడు నెలలపాటు అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈఓ కృష్ణా రెడ్డి, డీఆర్డీఓ శ్రీలత, డీపీఓ సురేష్ మోహన్, వైద్యాధికారి వెంకటేశ్వర్ రావు, ఎస్సీ కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ రామారావు, వివిధ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల జీవనోపాధిని మెరుగుపర్చడానికి అధికారులు కృషి చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** వరకు స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టాలన్నారు. ఐదు రోజుల పాటు రోజు వారిగా చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాలతో సమావేశాలు నిర్వహించి వారిని భాగస్వాములను చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్వాడీలు, వసతి గృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్ స్టాప్ లో పారిశుద్ధ పనులను చేపట్టాలన్నారు. అదేవిధ ంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు త్రాగు నీరు సరఫరా అందించాలని తెలిపారు. గ్రామాల రహదారులకు స్వాగతం, ధన్యవాదాలు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. మురుగు కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా అధికారులు కృషి చేయాలి అన్నారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ తగిన సంఖ్యలో వేసినట్లయితే దోమల వృద్ధిని నిరోధించవచ్చని తెలిపారు. విష జ్వరాలను గుర్తించి అవసరమైన చికిత్సలను అందించాలని ఆయన వైద్యాదికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాల్లో గృహాల నుండి వేరు చేయబడిన వ్యర్థాలను సేకరించి కంపోస్ట్ ఎరువును ఉత్పత్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో, మున్సిపాల్టీల పరిధిల్లో మనుషులపై దాడి చేసే వీధి కుక్కలను గుర్తించి స్టెరిలైట్ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

**★స్వచ్ఛదనం పచ్చదనంపై వ్యాసరచన, పద్య గేయ పోటీలు....** స్వచ్ఛధనం పచ్చదనంపై 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వ్యాస రచన, పద్య గేయాలలో పోటీలు నిర్వహించి మొదటి బహుమతి, రెండవ బహుమతుల కింద నగతు పారితోషికం ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. అదేవిధంగా గోడలపై పెయింటింగ్ పనులు చేపట్టాలని ఆయన తెలిపారు.

**★లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటాలి....**

లక్ష్యాలకు అనుగుణంగా సంబంధిత అధికారులు మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ప్రభుత్వ సంస్థల ప్రాంగణాల్లో ప్రణాళిక బద్దంగా వన మహోత్సవాన్ని విజయవంతంగా చేపట్టాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ నిమిత్తం అనువైన స్థలాలను గుర్తించాలని ఆయన అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో నూతన పార్కులకు శ్రీకారం చుట్టి సుందరీకరణ చేయాలని తెలిపారు. ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటేందుకు ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున మునగ , కరివేపాకు, మామిడి, ఉసిరి, దానిమ్మ తదితర ఇంటి అవసరాల నిమిత్తం ఉపయోగపడే మొక్కలను అందించాలని ఆయన తెలిపారు.విద్యుత్తు సమస్యలను పరిస్కరించడంతో పాటు ఒరిగిన స్తంబాలు, వ్రేలాడుతున్న వైర్లను సరిచేయాలని విద్యుత్ అధికారులను ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి , డిఆర్ డిఓ శ్రీనివాస్ , డిపిఓ జయసుధ, డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్, డీఇఓ రేణుకాదేవి, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్ , పశు సంవర్థక శాఖ అధికారి పూర్ణ చంద్ర రావు, మెప్మా పిడి రవికుమార్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడేను డ్రైడేగా కచ్చితంగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ రాధికా గుప్త





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( ఆగస్టు,2): మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల సమీక్ష సమావేశం జిల్లా కలెక్టరేట్‌లో జరిగింది. ఈ సమీక్షా సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధికా గుప్త మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం..ఫ్రైడేను డ్రై డేగాను కచ్చితంగా పాటించా లన్నారు. పారిశుధ్యం, పరిశుభ్రతను పాటించాలన్నారు. సీజనల్ వ్యాధుల నివారణ దృష్ట్యా ఆరోగ్య సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేందుకు సమగ్ర జ్వర సర్వేలు నిర్వహించాలన్నారు. లైన్ డిపార్ట్‌మెంట్ల సమన్వయంతో చురుకైన వ్యూహాల ద్వారా వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఆరోగ్య అవగాహన శిబిరాలు నిర్వహించాలన్నారు.వైద్యాధికారులందరూ మెడికల్ స్టాక్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసేలా చూసుకోవా లన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి మాట్లాడుతూ..

రోగి భద్రతను నిర్ధారించడానికి అన్ని మందులు గడువు తేదీల కోసం ప్రతి రోజూ తనిఖీ చేయాలన్నారు.నాన్–కమ్యూనికేబుల్ డిసీజెస్ నిర్వహణ కోసం 24/7 మందికి అందుబాటులో ఉంచాలన్నారు.వచ్చే వారంలోగా ఖాళీగా ఉన్న ఆరు స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయనున్నామన్నారు.డెంగ్యూ రిపోర్టులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. ప్రస్తుత డెంగ్యూ పాజిటివిటీ రేటు జనాభా విభాగంలో 6.7 కేసులుగా ఉందని, ఒక్కో శిబిరంలో కనీసం 100 మంది రోగులకు పరీక్షలు నిర్వహించాలన్నారు. రెండు ఔట్ పేషెంట్ రిజిస్టర్లు, రెండు రెఫరల్ రిజిస్టర్లు నిర్వహించాలన్నారు. ఆరోగ్య శిబిరాలు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతాయని,గరిష్ట కవరేజీని నిర్ధారించడానికి అధిక ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో శిబిరాలు నిర్వహించాలన్నారు.ఆగస్టు 6వ జవహర్‌నగర్ పీహెచ్‌సీలో,ఆగస్టు 8 బాలానగర్ పీహెచ్‌సీలో,ఆగస్టు 13న మల్కాజిగిరి పీహెచ్‌సీ, షాపూర్‌నగర్ పీహెచ్‌సీలలో క్యాన్సర్ అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.

**PUBLIC NOTICE**

Notice is hereby given to the general public that my client Sri N. Laxma Reddy S/o Late N. Ranga Reddy resident of H-No 1-71 Narsa Reddy Colony, Hydersha kote, Gandipet Mandal, Ranga Reddy Dist, while travelling on his motor bike on 30/07/2024 from his said resident to Hydershakote village has lost original Sale deed vide Document No. 5241/2012 for the Property comprising Of H-No. 8-56/2, Flat No. 408, Gayathri Apartments, Hydershakote, Gandipet Mandal, Ranga Reddy Dist.

If any person/s who finds the said document is requested to return the same to the below mentioned address and the person/s will be suitable rewarded.

**T. SANJEEVA REDDY**
(Advocate)
# 117 & 118, Libdom Villas
GandamGuda Village

# సంకల్ప బలంతోనే ఆ దైవ దర్శనానికి చేసుకొని ధైర్యంగా రావాలి

## • సైకిల్ యాత్రను జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ ఈటల సతీమణి జమున





శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 02) : సంకల్ప బలంతోనే ఆ దైవ దర్శనానికి చేరుకొని ధైర్యంగా రావాల్సిందిగా ఎంపీ ఈటల సతీమణి ఈటల జమున అన్నారు. గురువారం తూంకుంట మున్సిపల్ పరిధిలోని పోతాయిపల్లి లో గల శ్రీరామభద్రక్షేత్రం వద్దకు ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేంధర్ సతీమణి ఈటల జమున విచ్చేసి బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తూంకుంట నుంచి ఆయోద్యకు వెళ్ళే సంకల్ప సైకిల్ యాత్రను జెండాఊపి ప్రారంభించారు. కాగా సైకిల్ యాత్ర దిగ్విజయం అయ్యేందుకై శ్రీరామభద్ర ఆలయంలో వేదాంత బ్రహ్మణ పండితుడు పందరీ సంతోష్కుమార్ ప్రత్యేక సంకల్ప పూజలను, హెూం పూజలను పెద్ద ఎత్తున మంత్రోశ్చరణలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల జమున మాట్లాడుతూ 4 లక్షల మోజార్టీతో ఎంపీగా ఈటల రాజేందర్ గెలుపొందితే బీజేపీ కార్యకర్తలు, అభిమానులు షైకిల్ యాత్రను నిర్వహిస్తామని ఇక్కడి శ్రీరామభద్ర ఆలయంలో మొక్కుకున్నట్లు తెలిపారు. దైవానుగ్రహంతో, ఆశీస్సులతో తన భర్త ఈటల రాజేందర్ అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలుపొందినట్లు ఈటల జమున వివరించారు. ప్రజలకు సేవ చేసేవారు ఎప్పటికి ఉన్నత స్థానంలో ఉండేందుకు ఎదుగుతారని ఆమె వివరించారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని ప్రజల సహకారంతో, భగవంతుని ఆశీస్సులతో రాజకీయాలకతీతంగా అన్ని రంగాల్లో ఉత్తమ అభివృద్ధి పనులను చేపట్టడమే ఎంపీ ఈటల రాజేందర్ ధ్యేయమని, తమ ఆశయమని ఆమె వెల్లడించారు. బీజేపీ కార్యకర్తలు చేపట్టిన సైకిల్ యాత్ర విజయవంతం కావాలని శ్రీరామ భద్రున్ని వేడుకుంటున్నట్లు ఆమె చెప్పారు. కాగా తూంకుంటకు చెందిన బీజేపీ కార్యకర్తలు కాసుల కరుణాకర్, కాసుల సుభాష్ చంద్రబోస్, రాజారెడ్డి, హుజురాబాద్ కు చెందిన మరో ఇద్దరు పార్టీ కార్యకర్తలు సంకల్పయాత్రగా సైకిళ్ళపై తూంకుంట నుంచి అయోధ్యకు బయలుదేరారు.15 రోజుల నుంచి 20 రోజుల వరకు ఈ అయోధ్య సంకల్పయాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకుని అయోధ్యలో శ్రీరాముని దర్శనం చేసుకుని వస్తామని కాసుల కరుణాకర్,సు భాష్చంద్రబోస్, రాజారెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కాసుల నర్సింగ్గారావుగౌడ్, కాసుల ఈశ్వర్ గౌడ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో పచ్చదనంతో నిండిపోవాలి

## • కమిటీలను ఏర్పాటు చేయండి • బాధ్యతగా స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టండి





శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 02) :
ప్రతి గ్రామంలో పచ్చదనంతో నిండిపోవాలి గ్రామాల్లో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు కొత్తగా కమిటీలను ఏర్పాటు చేసి స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని బాధ్యతగా చేపట్టాలని మండల స్పెషలాఫీసర్, జిల్లా డిప్యూటీ కలెక్టర్ సైదులు ఆదేశిం చారు. శుక్రవారం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో మండల స్పెషలాఫీసర్ సైదులు మండల, గ్రామాధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా స్పెషలాఫీసర్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో పంచాయతీ ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శి, ఆశ వర్కర్, మహిళా విఓలతో నూతనంగా గ్రామ కమిటీలను విధిగా ఏర్పాటు చేసి స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని చురుక్కుగా నిర్వహించాలని సూచించారు.

గ్రామాల్లో సంబందిత పంచాయతీ స్పెషలాఫీసర్ ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహిం చాలని స్పెషలాఫీసర్ సూచించారు. ప్రస్తుతం వర్షాకాల సీజన్ అయినందున గ్రామాల్లో అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా ప్రతి రోజు పారిశుద్య కార్యక్రమాలను నిర్వహిస్తు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని స్పెషలాఫీసర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మమతబాయి, ఎ. ఎంపీఓ వినూత్న, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కట్ట మైసమ్మకు బోనాలు సమర్పన



బోనమెత్తిన గ్రామస్తులు

యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 02)ః మండలం పరిధిలోని జుంటుపల్లి ప్రాజెక్టు దగ్గర కట్ట మైసమ్మ తల్లికి పాడిపంటలతో అమ్మ సల్లంగా చూడమ్మా కట్ట మైసమ్మ తల్లి అంటూ చివరి ఆషాడం శుక్రవారం పగిడిపల్లి గ్రామంలో బోనాలు సమర్పించారు. సాయంత్రం మహిళలు ప్రత్యేకంగా బోనాలు నైవేద్యాలతో కట్ట మైసమ్మకు ఊరేగింపుగా చేరుకొని ఆలయం చుట్టూ ప్రదక్షణ చేస్తూ అమ్మవారికి బోనం నైవేద్యలను సమర్పించే మొక్కులు చెల్లించుకున్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు చరిత్రత్మక తీర్పునివ్వడం శుభ పరిమాణం



దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 02)ః మాదిగ బిడ్డల చిరకాల వాంఛ నెరవేరిందని బొంపల్లి మాజీ ఎంపిటిసి నాగారపు రాములు అన్నా రు. తెలంగాణ ఉద్యమం నుంచి బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఈ పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచార న్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాగానే వర్గీకరణకు మద్దతుగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి మాదిగ నేతల బృందంతో ప్రధానినీ కలిసి తీర్మాన కాఫీ అందించిన కేసీఆర్ మాదిగ పోరాట అమరులను ఆదుకున్నదన్నారు.

# సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

## మోదీ, మందక్రిష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం



మోదీ, మందక్రిష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 2): ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిఉస్తున్నామని బీజేపీ నాయకులు అన్నారు. శుక్రవారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో బీజేపీ, ఎమ్మార్పీస్ నాయకులు ప్రధాని నరేంద్రమోదీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందక్రిష్ణ మాదిగ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఎస్సీ వర్గీకరణతో మాదిగలకు న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, ఎమ్మార్పీస్ నాయకులు బాబయ్యనాయుడు, జనార్ధన్, నాగేందర్, జగదీశ్వర్, మల్లేశం, ఆలమయ్య, శ్రావణ్‌గౌడ్, నర్సిములు, జగదీశ్, యాదగిరి, శ్రీనివాస్, నర్సింలు, వీరేశం, గోపాల్, ముకుందం, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నోజిగూడలోని నల్లపోచమ్మ, ఎర్ర పోచమ్మ అమ్మవార్ల ఆలయంలో వార్షికోత్సవ ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలలో పాల్గొన్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 02) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ నల్ల పోచమ్మ, ఎర్ర పోచమ్మ, మహాంకాళమ్మ, ఈదమ్మ అమ్మవార్ల ఆలయాల వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కె.ఎం.రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ పోలగోని వెంకట స్వామి, డైరెక్టర్లు అల్వాల దర్శన్ గౌడ్, దర్శబోయిన శ్రీనివాస్, జితేందర్ నాయక్, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, పద్మయ్య, నల్లవెల్లి రమేష్ ముదిరాజ్, కొంతం శంకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, చౌదరిపల్లి నర్సింహా, శ్రీకాంత్ రెడ్డి, బాలగోని శంకర్ గౌడ్, జవాజి అశోక్, సదానందం, ఎంజల శంకర్ గౌడ్, ఎట్టల్ రెడ్డి, రదారం పెంటయ్య, శ్రీశైలం, నల్లవెల్లి మురిళి, లక్ష్మణ్ యాదవ్, సంతోష్ నాయక్, శ్రీధర్ గౌడ్, మహేష్, శ్రీకాంత్, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 02)ః
దోమ మండల పరిధిలో ని అయినాపూర్ గ్రామంలో పిల్లి నరిసిములు తల్లి పిల్లి రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. అయినాపూర్ మాజీ సర్పంచ్ ఈడిగి యాదమ్మ జ్ఞాపకార్థం అయినాపూర్ గ్రామ సమాజ సేవకులు అయినటువంటి భాస్కర్ గౌడ్, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం ఐదువేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈడిగి ఆశన్న గౌడ్, మరియు మాజీ ఉపసర్పంచ్ శేషమొల్ల వెంకటయ్య , నల్ల సాయిలు, గుడ్ల రాములు, జోగు ఎల్లప్ప, బోయిని చంద్రయ్య, పొట్ట అంజిలయ్య, పిల్లి చంద్రయ్య, సరగల్లా సాయన్న, జోగు చిన్న భీమయ్య, బోయిని చిన్న అంజిలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి



దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 02): గ్రామాల్లో చేపట్టిన అనేక అభివృద్ధి పనుల బిల్లులు చెల్లింపుల చేయాలని కోరుతూ రాష్ట్ర సచివాలయం ముందు చేపట్టే నిరసన కార్యక్రమానికి శుక్రవారం ఉదయం హైదరాబాద్ వెళ్తున్న పలువురు మాజీ సర్పంచులను దోమ పోలీసులు మండల కేంద్రం లో అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు పలువురు మాజీ సర్పంచుల ఇళ్లకు వెళ్లి తీసుకువచ్చారు సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి దాదాపుర్ కృష్ణ మల్లేపల్లి అంజిల య్య, సర్పంచులు మరికొందరు దోమ కు వచ్చి బయలు దేరే సమయానికి పోలీసులు అడ్డుకొన్నారు.

**పెండింగ్ బిల్లులు చెల్లించాలి.. సంఘం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి**

గ్రామాల్లో బాధ్యతగా సర్పంచులు అప్పులు తెచ్చి సొంత ఆస్తులు అమ్ముకొని అభివృద్ధి చేశారని ఉపాధి హామీ పథకం కింద గ్రామ పంచాయతీ భవనాలు డంపింగ్ యార్డ్ స్మశాన వాటికలు సీసీ రోడ్ల పనులు చేపట్టారు అని



ఇతర అభివృద్ధినిధులతో గ్రామ పంచాయతీ నిధులతో చేపట్టిన పనులకు సంబంధించినా బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని 36 గ్రామ పంచాయతీల్లో దాదాపు మూడు నుండి నాలుగు కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులు సర్పంచులకు రావాల్సి ఉందని రాజిరెడ్డి తెలిపారు ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించి అప్పుల ఉబిలో కూరుకు పోయిన సర్పంచులను ఆదుకోవాలని కోరారు.

# అంగన్వాడి-అమ్మ లాంటిది

● ఘనంగా తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం



పూడూరు మేజర్ న్యూస్ (ఆగస్టు 02):
పిల్లలకు తల్లిపాలు అమృతం లాంటివని అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు అన్న ప్రసరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... డబ్బా పాలతో పిల్లలు జబ్బు పడే అవకాశం ఉందని, పిల్లలకు తల్లిపాలు పట్టించడం ఎంతో శ్రేయస్కారం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తల్లి బిడ్డల క్షేమం కోసం అంగన్వాడి సెంటర్లలో అన్ని రకాల పౌష్టిక ఆహారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఆశా వర్కర్ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల కళ సాకారమైంది

● బిజెపి పార్టీ వికారాబాద్ నియోజకవర్గ కో ఆర్డినెటర్ వడ్ల నందు



ర్యాలీలో మాట్లాడుతున్న వడ్ల నందు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 02): రాజ్యాంగ స్ఫూర్తిని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వము ముందుకు తీసుకువెళ్తుందని బిజెపి వికారాబాద్ నియోజకవర్గ కో ఆర్డినెటర్ వడ్ల నందు అన్నారు. ఎస్సి వర్గీకరణకు సుప్రీంకోర్టు సమర్థించడంతో శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ర్యాలీ, సంబరాలు నిర్వహించారు. వడ్ల నందు మాట్లాడుతూ... ఎస్సి వర్గీకరణ కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసిన మంద కృష్ణ మాదిగ కు మద్దతుగా ప్రధాని నరేంద్ర మోడీ నిలిచారని అన్నారు. జాతి హక్కులకై జీవితాన్ని త్యాగం చేసి పోరాడిన మరో నెల్సన్ మండేలా మందకృష్ణ మాదిగ అన్నారు. నిప్పుల దండోర గుండెల చప్పుడు ఢిల్లీకి వినిపించిన వ్యక్తి మందకృష్ణ మాదిగ అన్నారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తీసేస్తారు అని తప్పుడు ప్రచారం చేసిన కాంగ్రెస్ కు ఈ చరిత్రాత్మకమైన నిర్ణయం చెంపపెట్టు అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకు వెళుతున్న బిజెపి మోడీ ప్రభుత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శ్రీకాంత్ రెడ్డి, బంద్యయ్య, యువ నాయకులు రాజు, రమేష్, శ్రీనివాస్, మొల్లప్ప, జనార్ధన్, గోవర్ధన్, అరవింద్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్మ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా జీవి రమేష్ ఎన్నిక



ట్రస్మా రాష్ట్ర ఎలక్షన్ కమిటిచే నియమితులైన కమిటీసభ్యులకు నియామక పత్రాలను అందజేస్తున్న దృశ్యం

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఆగస్ట్ 02): తెలంగాణ రాష్ట్రంలో గుర్తిపు పొందిన పాఠశాలల (ట్రస్మ) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికలు మేడిపల్లి ఎస్ వి ఎం హోటల్లో శుక్రవారం నిర్వహించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ట్రస్మ అధ్యక్షుడిగా జీవి రమేష్(ముద్ర స్కూల్) ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ నిర్మలా రెడ్డి(విజ్ఞాన్ స్కూల్) కోశాదికారిగా ఎస్ రమేష్(శ్రీ చైతన్య స్కూల్)లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ మధుసూదన్, కార్యదర్శి ఎన్ రమేష్ రావు, కోశాదికారి పి రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతనంగా నియామించ బడిన జిల్లా పిఎస్టి లు సమన్వయంతో అందరిని కలుపుకొని ముందుకు సాగుతూ ట్రస్మా అబివృద్ధికి పాటు పడాలని సూచించారు. అనంతరం ట్రస్మా రాష్ట్ర ఎలక్షన్ కమిటిచే నియమితులైన వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, బొల్లం శ్రీకాంత్, సాదుల బీరప్ప, గుల్సాని, శ్రీనివాస్ రెడ్డి,నాగార్జున రెడ్డి, సతీష్ కుమార్, రాధాకృ ష్ణ, భీంరెడ్డి, బాబురావు, వెంకన్న, శ్రీకాంత్, శ్యామ్, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రొంపల్లి-కోహిర్-జహీరాబాద్ ఆర్టీసీ సర్వీస్ యధాతతం



బంట్వారం, మేజర్‌న్యూస్ (ఆగస్టు 02): తాండూర్ డిపో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వల్ల రొంపల్లి -కోహిర్ -జహీరాబాద్ మీదుగా నడిచే సర్వీసును 30 రోజుల నుండి నిలిపివేయడంతో 8 గ్రామాల విద్యార్థులు పాఠశాలలకు సమయానికి చేరుకోవడం లేదని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. సుమారు 10 నుంచి15 గ్రామల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని 30 సంవత్సరాల నుండి రొంపల్లి నైట్ ఆల్ట్ బస్సు సర్వీసును కూడా పునర్ ప్రారంభించడానికి డి.ఎంని కోరినట్లు గ్రామస్తులు కోరారు. స్పీకర్ ఆదేశాల మేరకు ఇప్పటి తాండూర్ డిఎం సురేష్ కుమార్‌ని కలవగా వారు స్పందించి ఆ సర్వీస్ ను వెంటనే నేటి నుంచి ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో రొంపల్లి గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ భర్త.బి చందు సింగ్ మాజీ సర్పంచులు కే. సంగమేశ్వర్, రాధాకృష్ణ గౌడ్,కె .వీరప్ప, గ్రామ పెద్దలు తలారి మ ల్లేశం, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ తలారి వెంకటయ్య, బి సి సెల్ అధ్యక్షులు కొల్లూరు సాయిలు, సిహెచ్ రాజు, చర్ల వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# తాండూరు పోలీస్ స్టేషన్‌కు చేరిన పాతకుంటలో-గుట్టు భూముల పంచాయతీ

● ఒక్కరిపై ఒక్కరు పిర్యాదులు
● డీఎస్పీ కార్యాలయం దగ్గర లైన్ కట్టిన బాధితులు
● దర్యాప్తు చేస్తున్న పోలీస్‌లు

తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్టు 02): వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణములోనీ పాత కుంట ప్రాంతంలొ గల ఆదర్శ నగర్ లో జరుగుతున్న భూములలో గుట్టు లొల్లి శుక్రవారం నాడు తాండూరు పోలీస్ స్టేషన్‌కు చేరింది. అంతకు ముందు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు స్థానిక డీఎస్పీ కార్యాలయంలో పంచాయతీ సాగింది.పాతకుంట ప్రాంతంలోనీ భూముల విషయంలో కొన్నేళ్ల నుంచి గొడవగొడవలు జరుగుతున్నాయి. ఈ గొడవలు ఇటీవల కాలంలో మరింత పెరిగాయి.కొన్ని రోజుల క్రితం ఒక్క వ్యక్తి ఇక్కడ తన స్థలం ఉన్నదని ఏకంగా రోడ్డును తవ్వివేశారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జోక్యంతో ఎట్టకేలకు మున్సిపల్ కమిషనర్ రంగంలో దిగి తాత్కాలిక పరిష్కారం చేశారు. ఇప్పుడు ముగ్గురు వ్యక్తుల మధ్య గొడవలు ముదిరిపోయాయి. ఈ గొడవలకు చెక్ పెట్టేందుకు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి విజయ దేవిరంగారావు, శ్రీనివాస్ చారి, విఠల్ నాయక్ తో పాటు మరికొందరిని డీఎస్పీ కార్యాలయం కు పిలిపించి గొడవలు చేసుకోకుండా సర్వేలు చేసుకొని పరిష్కార మార్గంలో వెళ్ళాలని



డీఎస్పీ కార్యాలయం దగ్గర నిండిపోయిన పంచాయతీ సీన్.

సలహాలు,సూచనలు చేసి పంపారు. సాయంత్రంలోపే ఒక్కరిపై ఒక్కరు తాండూరు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదులు చేసుకున్నారు. కోర్టు ఆదేశాలతొని పెన్సింగ్ చేసిన కడిలను కూల్చి వేసి దౌర్జ్యనం చేశారు అని విజయ దేవి, ప్రవీణ్ ,శ్రీనివాస్ చారిల పైన పిర్యాదు చేశారు.మా భూముల్లో కే జొరబడ్డరు అని ప్రవీణ్ సోదరుడు నరేందర్ పిర్యాదు చేశారు.ఈ పిర్యాదులపై పోలీస్‌లు సమాచారం ఇవ్వడం లేదు ఇదిలా ఉండగా నిన్నా సాయంత్రం ఈ పంచాయతీ తతంగం హైదరబాద్ లో ఉన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి విజయ దేవి రంగారావులు తీసుకెళ్లారు. వెను వెంటనే ప్రవీణ్, శ్రీనివాస్ చారి,విఠల్ నాయక్ లు కుడా వెళ్ళారు.అందరికీ తల నొప్పిగా మారిన ఈ తతంగం ఎంత వరకు వస్తుందో అని పలువురు చర్చించుకుంటున్నారు.

## జన్ సాహస్, అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల చిన్నారులకు స్కూల్ బ్యాగ్, ఫుట్ మ్యాట్‌లు పంపిణీ



యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 02): మండలం పరిధిలోని బెన్నూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జన్ సాహస్ అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల చిన్నారులకు స్కూల్ బ్యాగ్ ఫుట్ మ్యాట్‌లు పంపిణీ కార్యక్రమం చేపట్టినా ఫౌండేషన్ సభ్యులు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పంచాయితీ సెక్రటరీ, నాయకులు వికాస్ జోషి, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## మల్లన్న గుట్ట పవిత్రతను కాపాడాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** కొల్లూరు గ్రామ శివారులోని మల్లన్న గుట్ట శివాలయ పవిత్రతను కాపాడాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు కొల్లూరు గ్రామనివాసి చింతలపురి జంగం ప్రదీప్ కుమార స్వామి తెలిపారు. పూర్వము నుండి మల్లన్న గుట్టలో వెలసిన శివాలయంలో గుట్ట చుట్టు పక్కల ఉన్న కొల్లూరు గ్రామ రైతులు, 10 తండల గిరిజనులు ప్రతి సంవత్సరం శివరాత్రి రోజు అభిషేకం, పూజలు నిర్వహించే వారు. రోజు రోజు అభివృధి చెందుతున్న సందర్భంగా కొల్లూరు గ్రామ నివాసి జంగం నందీశ్వర్ శ్రీ చింతలపురి చిన్మయ సేవా సమితి పేరుతో శివాలయం సాకుతో మల్లన్న గుట్టను, ప్రభుత్వ గైరాన్ భూమిని కాజేయాలని ప్రయత్నం చేస్తున్నారని వారు తెలిపారు. పూర్వము నుండి మల్లన్న గుట్ట శివాలయంలో చింతలపురి జంగం పంచక్షరయ్య శివరాత్రి రోజు పూజలు చేసి వచ్చే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసేవారు. పవిత్ర క్షేత్రం మల్లన్న గుట్టను, గుట్ట పక్కన ఉన్న ప్రభుత్వ గైరన్ భూమిని మల్లన్న గుట్టకు, శివాలయంకు సంబంధం లేని జంగం నందిశ్వర్ కాజేయలని ప్రయత్నం చేస్తున్న వ్యక్తికి ప్రభుత్వ గైరెన్ భూమిని ఇవ్వకుండ గ్రామ, తాండ ప్రజలకు ఉండేటట్లు చూడాలని వారు ప్రదీప్ కుమార్ కలెక్టర్ ను కోరారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు.. హర్షణీయం

### - మాజీ ఎంపీపీ అన్మగల్ల నర్సింలు



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువరించిందని మొత్తం ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై విచారణ చేయగా.. ఆరుగురు సభ్యులు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉండటంతో వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించడం చారిత్రాత్మక విషయమని, జస్టిస్ చంద్ర చుడ్ బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మాజీ ఎంపీపీ అన్మగల్ల నర్సింలు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణపై చారిత్రాత్మక తీర్పు.. సమర్ధించిన సుప్రీంకోర్టు, వర్గీకరణ సమర్థనీయమని పేర్కొంటూ దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసిందని, ఈ సందర్భంగా ఆయన అన్నారు. 1994వ సంవత్సరంలోనే అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ అమలు చేయగా ఓ వర్గం వారు వ్యతిరేకించి కోర్టుకు వెళ్లడంతో... వాయిదా పడిన ఎస్సీ వర్గీకరణ నేడు సుప్రీంకోర్టులో తీర్పు వెలువడడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం ఎస్సీ వర్గీకరణ కోసం ఎనలేని కృషి చేశారని.. దేశ ప్రధాని నరేంద్ర మోడీకి ఎస్సీ వర్గీకరణ విషయంలో వినతిపత్రం అందించారని పేర్కొన్నారు.

## అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా : ఒకరు మృతి



**ఉర్కొండ, మేజర్ న్యూస్:** అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడిన సంఘ టనలో ఒకరు మృతి, మరొకరికి గాయాలు అయ్యాయి. ఊర్కొండ మండల కేంద్రంలోని జడ్చర్ల-కల్వకుర్తి జాతీయ రహదారిపై ఈ సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన రైతు లక్ష్మయ్య అతని కుమారుడు చంద్రయ్య (28) వ్యవసాయ పనుల నిమిత్తం టాక్టర్ తీసుకోని కల్వకుర్తిలో పనులు ముగించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో మండల కేంద్రంలో ని కల్వకుర్తి-జడ్చర్ల ప్రధాన రహదారిపై అతివేగంతో ప్రయాణించి అదుపుతప్పి రోడ్డు దిగి చెట్టును ఢీకొట్టడంతో బోల్తాపడి టాక్టర్ నడుపుతున్న కుమారుడు చంద్రయ్య అక్కడికక్కడే మరణించాడు. తండ్రి లక్ష్మయ్యకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై వీరబాబు ఘటన స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా గాయపడిన లక్ష్మయ్యను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి మరొకరికి తీవ్ర గాయాలు



**దామర గిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మద్దెల్ బీడ్ గెట్ దగ్గర శుక్రవారం సాయంత్రం 8 గంటల ప్రాంతంలో ద్విచక్ర వాహన ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘట చోటు చేసుకొంది గ్రామస్తుల కథనం మేరకు దామరగిద్ద గ్రామానికి చెందిన ఎనికేలా లాలప్ప (25) మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు ఇంకో వ్యక్తికి తీవ్ర గాయాలై జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు

## స్వచ్ఛదనం- పచ్చదనంపై పాఠశాలల్లో వ్యాసరచన ఉపన్యాస పోటీలు : డీఈఓ రవీందర్

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం- పచ్చదనం న్యూట్రి గార్డెన్లు విస్తృతంగా ప్రచారం చేయడం కోసం జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మరియు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యార్థులను భాగస్వాములను చేస్తూ అవగాహన కలిగించడంలో భాగంగా ప్రతి పాఠశాలలో వ్యాసరచన ,ఉపన్యాస పోటీలను కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవీందర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వ్యాసరచన ,ఉపన్యాస అంశము -పాఠశాలల్లో స్వచ్ఛదనం -పచ్చదనం, న్యూట్రి గార్డెన్స్ పై నిర్వహిస్తారు. 5వ తేదీన పాఠశాల స్థాయిలో వ్యాసరచన ఉపన్యాసము, 7న మండల స్థాయిలో వ్యాసరచన ఉపన్యాసము, 9న జిల్లా స్థాయిలో వ్యాసరచన ఉపన్యాసము విద్యార్థులకు నిర్వహిస్తారు. పాఠశాలల్లోని 6 ,7 తరగతు లకు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు అందిస్తారు. పాఠశాల స్థాయిలో 8, 9 ,10 తరగతుల విద్యార్థుల నుండి ప్రథమ స్థాయి పొందిన వారిని మండల స్థాయిలో పోటీలకు, మండల స్థాయిలో పోటీలలో ప్రథమ స్థాయి పొందిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపుతారు. ఈ పోటీల నిర్వహణలో పాఠశాల స్థాయిలో తెలుగు, జీవశాస్త్ర ఉపాధ్యాయుల సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు. మండల స్థాయిలో తెలుగు పండితుల సేవలను న్యాయ నిర్ణయితలు స్వీకరించాలి. జిల్లా స్థాయిలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలోని బృందం న్యాయ నిర్ణయితలను సూచిస్తుంది అన్నారు .ఈ కార్యక్రమాన్ని అత్యంత ముఖ్యమైన కార్యక్రమముగా సేకరించి నిర్వహించాల్సిందిగా డాక్యుమెంటేషన్ పాఠశాల మండల స్థాయిలలో తప్పకుండా నిర్వహించాల్సిందిగా డిఇఓ ఆదేశాలు జారీ చేశారు.

## సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మక తీర్పు, వర్గీకరణ అమలు విషయం పట్ల

### - రాజాపూర్ మండల కేంద్రంలో పలు పార్టీల నాయకుల పాలాభిషేకం





**రాజాపూర్ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువరించిందని మొత్తం ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై విచారణ చేయగా.. ఆరుగురు సభ్యులు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉండటంతో వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించడం చారిత్రాత్మక విషయమని, పలు పార్టీల నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు. శుక్రవారం రాజాపూర్ ముఖ్య కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై చారిత్రాత్మక తీర్పు.. సమర్థించిన సుప్రీంకోర్టు, వర్గీకరణ సమర్థనీయమని పేర్కొంటూ దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. 30 ఏళ్లకు పైగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వర్గీకరణ పై ఎన్నో పోరాటాలు చేసి వర్గీకరణను సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షించదగ్గ విషయం

### - బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కాటెపాగ ఆనంద్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పొందుపర్చిన ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు, మాదిగ మాదిగ ఉప కులాలు అందుకోవడంలో నష్టపోయారని గురువారం సుప్రింకోర్టు ఎస్సి వర్గీకరణపై ఇచ్చిన చారిత్రాత్మక మైన తీర్పుతో ఎన్నో ఏళ్ల నుంచి మాదిగ, మాదిగ ఉపకులాల పోరాటం వారి కృషి ఫలించిందని బీజేపీ రాజాపూర్ మండల ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి గూడ గ్రామానికి చెందిన కాటెపాగ ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తక్షణమే రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ప్రకటించినందుకు మాదిగ జాతి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. గత ముప్పై ఏళ్ల నుండి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ ఎస్సి వర్గీకరణపై పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే అనీ ఈ ఎస్సి వర్గీకరణ అంశం పైన బీజేపీ పార్టీ కేంద్రప్రభుత్వం మద్దతు తెలపడంతోనే ఈరోజు సుప్రింకోర్టులో వర్గీకరణపై సానుకూలంగా తీర్పు వచ్చిందని అందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణా వచ్చినప్పుడు ప్రత్యక్షంగా మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగే విధంగా చూస్తానని మాట ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ ఆ హామీని నెరవేర్చారన్నారు. ఇందుకు మాదిగ మాదిగ ఉపకులాల తరుపున మందకృష్ణ మాదిగకు మరియు తెలంగాణా బీజేపీ పార్టీకి, ఎస్సి వర్గీకరణ అంశం తన భుజాలపైన వేసుకొని మందకృష్ణకు మద్దతుగా నిలిచిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి మాదిగ మాదిగ ఉప కులాల సామాజిక వర్గం రుణపడి వుంటుందని ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని ఆనంద్ కుమార్ పేర్కొన్నారు.

## బీసీలకు న్యాయం చేయాలని

## జ్యోతిబాపూలే, సాహు మహారాజ్ విగ్రహాలకు వినతి పత్రాలు

### -45 శాతం రిసర్వేషన్ కల్పించాలి -బిసి భవనాలు నిర్మించాలి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ పట్టణంలోని బీసీ స్టడీ సర్కిల్ ఆవరణలోని మహాత్మ జ్యోతి రావు పూలే, సాహూ మహారాజ్ చిత్రపటానికి జిల్లా బీసీ మేధావుల సంఘం అధ్యక్షుడు పాండురంగం, ప్రధాన కార్యదర్శి నందేల్లి ప్రభాకర్, సలహాదారు వై అంజయ్య యాదవ్ ల సమక్షంలో వినతి పత్రం ఇచ్చారు. ఎన్.ప్రభాకర్ మాట్లాడుతూ, దేశంలో 60% పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు భారతదేశపు గడ్డపైన నివాసిస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని అన్నారు .బీసీ విద్యార్థుల భవిష్యత్తును నిండుగా మంచుతున్నారని అన్నారు. బీసీలకు రావాల్సిన సంక్షేమ పథకాలు అంతంత మాత్రమే ఇచ్చి ఇవ్వనట్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ 45% పైగా అమలు చేయాలని అన్నారు. బీసీ మేధాల సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు జి. పాండురంగం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో బీసీ భవనాలను అదేవిధంగా మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే ,సాహూ మహారాజ్ విగ్రహాలను ప్రతి మండల కేంద్రాలలో ఏర్పాటు చేయాలని అన్నారు. బీసీలకు రావలసిన నిధులను ఎక్కువ మొత్తంలో కేటాయించాలి అన్నారు. బీసీ కులాలకు రాజకీయంగా, కార్పోరేషన్ చైర్మన్లుగా, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో బిసి మహిళ అధ్యక్షురాలు వనజ ,స్వప్న, వెంకట్రాముడు ,టి. భాస్కరయ్య, రామచందర్ జి ,మల్లికార్జున్ ,శాంతి, సుశీల ,రుక్మిణి పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సదానందా రెడ్డి



బీజేపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సదా నందా రెడ్డి.

పరిగి మేజర్ న్యూస్ (ఆగస్టు 02)ః రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సదానంద రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగి పట్టణంలోని బిజెపి కార్యాలయం లో పరిగి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన పరిగి మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... సార్వత్రిక ఎన్నికల్లో 17 బిజెపి ఎంపి సీట్లకు గాను 8 సీట్లు గెలవడం సంతోషమాన్నారు. వాటిలో చేవెళ్ల సీటు ఉండటం కూడా చాల సంతోషమని పేర్కొన్నారు. పరిగి మండల ప్రజలు మునుపెన్నడు లేనివిధం గా బిజెపిని ఎంతగానో ఆదరించడం వలన దానికి తోడుగా ప్రతి కార్యకర్త శ్రమ ఉండడం వలన పరిగి మండలంలో ఓటు శాతం పెరగడం జరిగిందన్నారు. చేవెళ్ల పార్లమెంటు ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి భారీ మెజారిటీ అందించిన ప్రజలకు ధన్యవాదములు తెలియజేశారు. అదేవిధంగా వచ్చే శాసనసభ ఎన్నిక ల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామపంచాయతీ లో పోటీ చేసి గెలుపు కొరకు కృషి చేయాలని సూచించారు. ప్రజల ఆకాంక్షల కోసం ప్రజల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని పరిగి మండల కార్యవర్గ సమావేశం హామీ ఇస్తుందని అన్నారు. ఈ మండల కార్యవర్గంలో పరిగి మండ ల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప,జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు రాము యాదవ్, జిల్లా కార్యదర్శి పెంటయ్య గుప్తా, జిల్లా కార్యవర్గ సభ్యులు నర్సింలు , అసెంబ్లీ కన్వీనర్ నరసింహ, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి ,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులువెంకటయ్య, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మరియు పరిగి మండల ఉపాధ్యక్షులు కోస్గి కృష్ణ, సుభాని, మండల ప్రధాన కార్యదర్శిలు నాగేష్, బీమయ్య, బీమయ్య, వివిధ మోర్చాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బూతు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# శాకంబరి రూపంలో దర్శనం ఇచ్చిన కన్యకా పరమేశ్వరి అమ్మవారు



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 02)ః ఆర్యవైశ్య సంఘం మరియు ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో వికారాబాద్ రామ మందిరంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారిని శాకంబరి రూపంలో అలంకరించారు. అలాగే మన ఊరు మనసారే కార్యక్రమంలో భాగంగా కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు.

ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాలే లక్ష్మణ్ గుప్తా, ప్రధాన కార్యదర్శి యాష్కి సునీల్ కుమార్, ఉపాధ్యక్షులు ఈరెల్లి రఘునందన్, కోశాధికారి దోమ శ్రీకాంత్, సహాయ కార్యదర్శి మ్యాదం వేణుగోపాల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు యాష్కి శిరీష, మహిళా సంఘం అధ్యక్షురాలు మ్యాదం లక్ష్మి, ప్రధాన కార్యదర్శి యాష్కి సువర్ణ, ఉపాధ్యక్షురాలు కొట్టి విజయలక్ష్మి, సహాయ కార్యదర్శి కుంచం శ్రీదేవి, కోశాధికారి పోకల మమత, ఆర్యవైశ్య సంఘం మరియు మహిళా సంఘం సభ్యులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుది ఫలితాలతో వికారాబాద్‌లో విజయోత్సవ ర్యాలీ

● సోషలిస్ట్ జిల్లా అధ్యక్షులు ఆనంద్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 02)ః వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మరియు మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు మరియు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కార్యకర్తలు నాయకులతో వికారాబాద్ పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి మద్దతుకు పలికిన వడ్ల నందు, సోషలిస్ట్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాట్లాడుతూ... ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ సాధన అని తెలియజేస్తూ ఇంతటి మహోన్నత మైనటువంటి ఉద్యమాన్ని నడిపిన దక్షిణ భారతదేశ నెల్సన్ మండేలా భారత దేశ ఆధునిక ఉద్యమాల పితామహుడు మందకృష్ణ మాదికి మరియు ఈ 30 ఏళ్ల ఉద్యమాన్ని గుర్తించి గౌరవించి మీకు అండగా నేను ఉంటా అని ముందుకొచ్చిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. దేశంలోనే షెడ్యూల్ కులాల వర్గీకరణ పై ఎన్నో ప్రభుత్వాలు అనేక కమిషన్లు వేసి కమిషన్ల నివేదికలు ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చినను ఎన్నో రాష్ట్ర ప్రభుత్వాలు వారి వారి రాష్ట్రాల అసెంబ్లీలో అఖిలపక్షాన్ని కేంద్రానికి పంపించిన అదేవిధంగా వర్గీకరణ చేయాలని అనేక రాజకీయ పార్టీలు లేఖలు రాసి కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తెచ్చిన కంటే ముందుగానే పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏబిసిడి వర్గీకరణ చేసిపెట్టిన ఘనత చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. వారి వారి నిర్ణయాల వల్లనే ఈ ఈ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఈనాడు ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నియమించిన ఏడుగురు జడ్జీలతో ఏర్పడిన ధర్మాసనం అందులో ఉన్న ఏడుగురు జడ్జిలకు ఆరుగురు జడ్జీలు దీనికి అనుకూలంగా తీర్పులు ఇచ్చినరంటే మూలాలు చంద్రబాబు నాయుడు అదే విధంగా ఈ దేశంలో మాదిగ మాదిగ ఉపకులాలు బ్రతికున్నంత కాలం ఆ ధర్మాసనంలో ఉన్నటువంటి జడ్జిల అందరికీ రుణపడి ఉంటారని తెలియజేస్తూ స్వాతంత్ర ఉత్సవాలను, సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొడిగంటి మల్లికార్జున మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ, ఎంఎస్పీ సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జగన్, భరత్, దప్పు మోహన్, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 2): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు ఇల్లూరి క్రాంతికుమార్, ఉపాధ్యాయురాలు సంధ్యను సన్మానించారు. శుక్రవారం పాత కొడంగల్ పాఠశాల ఆవరణలో గ్రామస్థులు వారిని పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ పాఠశాలలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు ఇల్లూరి క్రాంతికుమార్, సంధ్య 64 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించి వారి విద్యాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్ పర్సన్ పార్వతమ్మ, మాజీ సర్పంచ్ రాములు, నాయకులు బుగ్గయ్య, యువకులు రాజశేఖర్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించిన గ్రామస్థులు



# గ్రామ దేవతలను భక్తి శ్రద్ధలతో కొలుచుకోవాలి - బద్దం జగన్ మోహన్ రెడ్డి



అమ్మవారి దేవాలయానికి స్లాబ్ వేయిస్తున్న దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 02) : ప్రతి ఒక్కరూ గ్రామ దేవతలను భక్తి శ్రద్ధలతో కొలుచుకోవాలని పోచారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ కెఎల్ మహేంద్రా నగర్ (వికలాంగుల కాలనీ)లో అమ్మవారి దేవాలయానికి బద్దం జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం రూ.50 వేల విలువతో స్లాబ్ వేయించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీర్వాదాలు ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలరాజు, మహేష్, సంపత్, శ్యామ్ కుమార్, యాదగిరి, రాములు, ఎల్లయ్య, రాజు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ.టి.ఐలో చేరేందుకు 12 వరకు అవకాశం

● ప్రిన్సిపాల్ శంకరయ్య



మేడ్చల్ జిల్లా, ప్రతినిధి మేజర్ న్యూస్ (ఆగస్టు 02)ః మేడ్చల్ జిల్లాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐ.టి.ఐ. కోర్సులలో చేరేందుకు ఆగస్టు 12 వరకు అవకాశం ఉందని ప్రభుత్వ ఐ.టి.ఐ. ఆల్వాల్ ప్రిన్సిపాల్, ఐ.టి.ఐ జిల్లా కన్వీనర్ పి. శంకరయ్య అన్నారు. శుక్రవారం ఆయన ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేస్తూ, అల్వాల్ ఐ.టి.ఐలో 2024?2025 విద్య సంవత్సరానికి సంబందించి న ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, ఎలక్ట్రానిక్ మెకానిక్, మెకానిక్ డీజిల్, డ్రాఫ్ట్మన్ సివిల్, వెల్డర్, ఫ్యాషన్ డిజైన్ అండ్ టెక్నాలజీ, సోలార్ టెక్నిషియన్ అండ్ ఎలక్ట్రికల్ సీట్ల ప్రవేశానికి పదోవ తరగతి, ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్ధినీ విద్యార్ధులకు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు జ్టీజ్ఫీబ్రుజ్ఘ్బ్ఝజ్బ్బు.జౌరి.జీషి వెబ్ సైట్‌లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.మూడవ విడతకి సంబంధిచిన ఈ నెల 2 నుంచి 12 వ,తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని శంకరయ్య వెల్లడించారు.

# కార్యవర్గ సమావేశానికి హాజరైన బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి



దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 02)ః భారతీయ జనతా పార్టీ పరిగి నియోజకవర్గం, దాదాపూర్ గ్రామంలో దోమ మండల అధ్యక్షులు అనంతయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా బిజెపి సీనియర్ నాయకులు కరణం ప్రహ్లాద రావు, మారుతీ కిరణ్ బూనేటి , బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి ఈశ్వరప్ప, జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి , బిజెపి సీనియర్ నాయకులు గణపురం వెంకటయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారుతీ కిరణ్ బూనేటి మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వ రెడ్డిసహకారంతో దోమ మండలం జడ్పిటిసి అదేవిధంగా మండలంలోని అత్యధిక ఎంపీటీసీలను, సర్పంచ్లను, వార్డు నెంబర్లను, కైవసం చేసుకోవాలని పరిగి గడ్డమీద కాషాయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామంతపూర్‌లోని శ్రీ ప్రజా క్లినిక్ సీజ్

● జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: రఘు నాథ స్వామి



క్లీనిక్‌ను సీజ్ చేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: రఘు నాథ స్వామి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 02): మేడ్చల్ జిల్లాలోని రామంతపూర్ లో శ్రీ ప్రజా క్లినిక్ ను శుక్రవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: టి. రఘునాధ స్వామి సీజ్ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపిన వివరాల ప్రకారం రామంతపూర్ లోని శ్రీ ప్రజా క్లినిక్ నిర్వాహకులు ఎల్. అశోక్‌పై ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. మెడిసిన్‌లో గ్రాడ్యుయేట్ అయిన ఎల్. అశోక్ రోగులకు హై అండ్ యాంటీబైటిక్స్ మరియు ఇన్సులేషన్‌లతో సహా అలోపతి మందులను సూచిస్తున్నారని తెలిపారు.అతని డిగ్రీ నిబంధనలకు విరుద్ధంగా అశోక్ వైద్యం అందిస్తున్నారని అన్నారు. మరియు ఎల్. అశోక్ యునాని ఉద్యోగి అని కూడా తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాలుగా అశోక్ క్లినికల్ నడుపుతున్నాడని అతను 1994 సంవత్సరం నుంచి బి హెచ్ ఎం ఎస్ డిగ్రీ ని కలిగి ఉన్నాడని నిబంధనల ప్రకారం తెలంగాణ ప్రభుత్వ బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ లో నమోదు చేసుకోలేదని తెలిపారు. తనిఖీల్లో అధిక యాంటీబయాటిక్ హై అండ్ స్టెరాయాయిడ్స్ ఇంజక్షన్లు మరియు సరియైన రిజిస్ట్రేషన్ అర్హత కలిగిన వైద్యులు లేకుండా చట్టవిరుద్ధంగా చికిత్స అందిస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. సరియైన ల్యాబ్ అనుమతులు లేకుండా నమూనాలను సేకరిస్తున్నాడని అతను అల్లోపతి చట్టం 2010 ఉల్లంఘిస్తూ వైద్య నిపుణుడిగా మెడికల్ ప్రాక్టీస్ చేస్తున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా క్లినిక్ ను అలోపతి మందులను ప్రాక్టీస్ చేసి రాస్తూ అమాయక ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడని పేర్కొంటూ.. పై పొరపాట్ల దృశ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: టి. రఘునాథస్వామి క్లినిక్ ను సీజ్ చేయడం జరిగింది.



క్లినిక్‌వైద్యులతో మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: రఘు నాథ స్వామి

# పెస్టీసైడ్,ఫెర్టీలైజర్ షాపులలో నఖిలీ మందులా?

## అధికధ లతోరైతులను నట్టేట ముంచుతున్న షాపులు.



మర్పల్లి మేజర్‌న్యూస్ (ఆగష్టు 02) ఫెర్టీలైజర్, ఫెస్టీసైడ్ నడుపుతున్న షాపుల యజమానులకు కనీస అర్హత, అనుభవం లేకున్నావ్యవసాయ అధికారుల ఇష్టరాజ్యంతో గ్రామ,గ్రామాన షాపులు ఏర్పాటు చేసి అధికధరలతో రైతులను నట్టే ముంచుతున్నా రనే ఆరోపనలు మండలంలో వినిపిస్తూన్నాయి. సేట్--మా పత్తీ చేలో పేను,బంక అధికంగా అయిందీ ఎం--మందు కొట్టాలి అని రైతుఅడుగంగానే తను తెలిసినా తెలియక పోయినా తనకు తోచిన మందును ఇచ్చిఇది పిచుకారి చెయ్య పేనుండదు, పురుగుండదు అంటూ ఫెర్టీలైజర్ యజమానులుచిత సలహా ఇవ్వడంతో గొర్రే కరికొడిని నమ్మినట్లు రైతు షాపు యజమాని ఇచ్చిన మందులను పిచికారి చేస్తే పేనుకాదుకదా మరింత పెను పేను పెరిగిందనీ కొందరురైతులు పేర్కొంటున్నారు.పేను పోలేదు సేట్-- అని మళ్లి షాపు యజమాని దగ్గరకువెళ్ళి చెప్పుతేఇది పిచికారి చెయ్యి పేను కాదు కదా దాని అమ్మ కూడా పోతుందనీ మరోబ్ర్యాండు మందు ఇవ్వడం ఇలా ప్రతి సారి మందులకు తడిసి తడిసి బిల్లులు మోపేడు కావడం కొన్ని సార్లు రైతులు పండించిన పత్తి పంట పురుగు మందులకు,ఫర్టీలైజర్‌కు మాత్రం సరిపోని పరిస్థితి దాపురిస్తుందనీ కొందరు రైతులు వాపోతున్నారు.అప్పుల బాధలతో రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటుంటే పురుగు మందులు, ఫెర్టీలైజర్ యజమాను మాత్రం కార్లు ,బంగ్లాలో రాజా జీవితాన్ని అనుభవి స్తూన్నారనీ కొందరే పేరోకంటున్నారు. ఇదంతటీకి కారణం వ్యవసాయ అధికారుల అజమాయిషీ లేకపోవడం,ఇక తూ-- తూ-- మంత్రం గా తనిఖిలు చేయడం తనిఖీలు చేసినప్పుడు అధికారులు షాపులయజమానులకు లోపాయి కారనంగా లోబడడంమే కారణమనీ కొందరు రైతులు అంటున్నారు.కొందరు రైతులు మర్పల్లి నఖిలి మందులున్నాయనీ సదాశివపేట్,తాండూర్‌ల లోకొనుగోలు చేస్తూన్నట్లు సమాచారం.అక్కడ మందులు అసలుగా బావిస్తూన్నారు.జిల్లా స్థాయి అధికారులు కొంద పర్యవేక్షన చేయాలనీ కొందరు రైతులు పేర్కోంటున్నారు.



# తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

● ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీబాయి



తల్లిపాల వారోత్సవాల్లో ఐసిడిఎస్ సూపర్‌వైజర్, టీచర్లు, ఆశాల, ఆయాలు



తల్లిపాల విశిష్టతను వివరిస్తున్న సూపర్‌వైజర్ లక్ష్మీబాయి

నందిగామ/కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 02): తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, బిడ్డకుముర్రుపాలు పట్టించడం వల్ల రోగనిరోధకశక్తి పెరుగడంతో పాటు ఆరోగ్య ఎదుగుదలకు దోహదం చేస్తుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీబాయి అన్నారు. తల్లిపాల విశిష్టతను గర్భిణీలు, బాలింతలు గుర్తించాలని ఆమె పేర్కొన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలు, ఉపకేంద్రాలు, పిహెచ్‌సి స్థాయిల్లో ఈనెల 1నుండి 7వరకు కొనసాగనున్న తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం నందిగామ మండలం రంగాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యత, పోత పాల వల్ల కలిగే నష్టాల గురించి గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీబాయి, నాట్కో సూర్యనారాయణ, పంచాయతి కార్యదర్శి వెంకటేష్,, వివిధ కేంద్రాల అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు, తల్లులు, ఆయాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మిబాయి మాట్లాడుతూ ముర్రుపాల వల్ల బిడ్డలో రోగనిరోధకశక్తి పెరగడంతో పాటు ఆరోగ్య ఎదుగుదలకు ఉపకరిస్తుందని తెలిపారు. ఆరు నెలల వరకు బాలింతలు తమ బిడ్డలకు విధిగా పోతపాలు కాకుండ తల్లిపాలు తాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎమ్ రేణుక, అంగన్‌వాడీ టీచర్లు ధనమ్మ, సుజాత, సంతోష, మహేశ్వరి, శోభ, ఆశా కార్యకర్తలు, తల్లులు, అంగన్‌వాడీ కేంద్రాల ఆయాలు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్-10వ విడతలో 173 మంది బాలకార్మికులకు విముక్తి

● జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు02):బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-10 విడుతలో జిల్లా వ్యాప్తంగా 173 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి తెలిపారు.ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం జిల్లాలో సబ్ డివిజన్ ల వారీగా 03 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, జులై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్-10 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగిందన్నారు.ఇందులో 173 మంది బాలకార్మికులను గుర్తించ డమైనదని తెలిపారు.ఇందులో 151 మంది మగ పిల్లలు మరియు 22 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. 173 మంది బాలబాలికలలో 31 మంది ఇతర రాష్ట్రాలకు సంబందించినవారు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న వారిపైన 15 ఎఫ్ఐఆర్ లు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. సబ్ డివిజన్‌ల వారీగా వివిధ శాఖల అధికారులు సమన్వయముతో కలసి పని చేసి ఆపరేషన్ ముస్కాన్-10 ను విజయవంతం చేసిన ప్రత్యేక బృందాల సభ్యులను ప్రతి ఒక్కరిని ఈ సందర్బంగా ఆయన అభినందించారు.

# సైబర్ నేరాల ఉచ్చులో పడకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి

● అత్యాశకుపోతే కొంప కొల్లేరే

● తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి వెల్లడి




తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్టు 02): సైబర్ నేరగాళ్ల మాయలో పడకుండా ప్రతిఒక్కరూ చాలా జాగ్రత్తగా ఉండాలి అని ఎలాంటి పొరపాట్లు చేసిన కొంపకొల్లేరు చేసుకోవాల్సిందే అని తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో ఆయన శుక్రవారం నాడు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ మధ్యకాలంలో సైబర్ క్రైమ్ నేరాలు పెచ్చు పెరిగి పోతున్నాయి అని ఆయన చెప్పారు.సైబర్ నేరగాళ్లు చాలా తెలివితో ట్రాప్ చేస్తారని వారు రకరకాల మాటలతో వ్యక్తులను రంగంలో దింపి మోసం చేస్తున్నారని ఆయన తెలిపారు. లింక్స్ ఓపెన్ చేయకూడదు అని అన్నార. కొందరి తెలియక, మరికొందరు అత్యాశతో మోస పోతున్నారు అని ఆయన అన్నారు. ఎవరూ ఎన్ని అడిగిన బ్యాంక్ అకౌంట్ నెంబర్స్ ఇవ్వకూడదు అని, ఓటిపి చెప్పకూడదు అని ఆయన పేర్కొన్నారు. తాండూరు ప్రాంతంలా గత నెలలో మూడు సైబర్ నేరాల గురించి పిర్యాదులు వచ్చాయి అని ఆయన వెల్లడించారు. త్వరలోనే సైబర్ నేరాల గురించి ముఫై అంశాలపై ప్రోగ్రామ్స్ పెట్టనున్నట్లు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని పాత కుంట ప్రాంతంలా కొందరి భూములకు సంబంధించి తరచుగా గొడవలు జరుగుతున్నాయి అని దీంతో ఒక్కరిపై ఒక్కరు పిర్యాదులు చేసుకోవడంతో ముందు జాగ్రత్తగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరినీ పిలిపించి వారివారితో చర్చించి చిన్న చిన్న సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు రావాలి అని వారికి నచ్చచెప్పడం జరిగింది అని ఆయన చెప్పారు. తాండూరులో ట్రాఫిక్ నియంత్రణ కోసం చర్యలూ తీసుకోనున్నట్లు తెలిపారు. అక్కడక్కడ బరికెడ్స్ ఏర్పాటు చేసి సైలెంట్ బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్ లకు సహకరించాలి అని డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు.